
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# మహాభారతంలో వాక్స్వరూపం

డా. కె. కరుణశ్రీ
డి. కె. ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం)
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మనిషిని జ్ఞానిగా మార్చగలిగిన ఉత్తమ సాధనం వాక్కు. చతుర్విధపురుషార్థాల్లో ఇది ఉంది అది లేదు అనే సందేహం లేకుండా అన్ని విషయాల్ని తనలో ఇముడ్చుకున్న గ్రంథం మహాభారతం. అటువంటి అనేకానేక విషయాల్లో వాక్స్వరూప వివరణం కూడా ఒకటి. ఇది అశ్వమేధ పర్వంలో మనకు కన్పిస్తుంది. అశ్వమేధపర్వంలో అర్జునుడి అభ్యర్థన మేరకు అమూల్యమైన అనేక ఆధ్యాత్మిక అంశాల్ని, ముక్తిసాధనా మార్గాల్ని వివరించిన కృష్ణపరమాత్మ అర్జునుడి పై ఉన్న ప్రేమ కారణంగా మరికొన్ని విషయాల్ని వివరించాడు. ఆ విషయాలు ఒక బ్రాహ్మణుడు తన భార్యకు చేసిన తత్త్వో పదేశంగా అర్జునుడికి బోధించాడు.

ఇది ఇద్దరు భార్యాభర్తల మధ్య జరిగిన గొప్ప వేదాంత సంభాషణ. దీనికి 'అభయ' మనే పేరు కూడా ఉంది. ఒకానొక ఊళ్ళో ఒక గొప్ప వేదాంత పండితుడుండేవాడు. ఊరందరూ అతడి ఆత్మజ్ఞానానికి సంతుష్టులై అతణ్ణి గౌరవిస్తూ, తమతమ సందేహాల్ని తీర్చుకుంటూ ఉండేవారు. ఆ బ్రాహ్మణుడు లోక విషయాలకు దూరంగా ఉంటూ అంతర్ముఖుడై ఏకాంత జీవనం గడపాలని నిర్ణయించుకున్నాడు. ఆ విషయాన్ని గమనించిన అతని భార్య తన భర్తతో 'స్వామీ! మీరు ఆత్మజ్ఞాన సంపన్నులు. ఎందరెందరో మిమ్మల్ని ఆశ్రయించి తరిస్తున్నారు. మీ భార్యనైన నాకు కూడా ఆధ్యాత్మ జ్ఞానాన్ని ప్రసాదించి నన్ను తరింపజేయండి' అని అత్యంత వినయంతో భర్తను ప్రార్థించింది. భార్య యొక్క ఆసక్తికి ఎంతో సంతోషించి ఆ బ్రాహ్మణుడు తనకు తెలిసిన ఆధ్యాత్మక జ్ఞానాన్ని భార్యకు తెలియ చెప్పేందుకు సిద్ధమయ్యాడు.

బ్రాహ్మణుడు తన భార్యకు అక్షర తత్వాన్ని వివరిస్తున్న సమయంలో మనోవాక్కుల్లో మనస్సు గొప్పదా? లేక వాక్కు గొప్పదా? అని ఆమె ప్రశ్నించింది. అందుకు సమాధానంగా బ్రాహ్మణుడు ఈ విధంగా చెప్పాడు. ఒకసారి మనస్సు, వాక్కు రెండు రూపాలు ధరించి బ్రహ్మ దగ్గరకు వచ్చి 'మా ఇద్దరిలో ఎవరు గొప్ప?' అని అడిగాయట! దానికి సమాధానంగా బ్రహ్మ 'మనస్సే గొప్పది' అని సమాధానం చెప్పాడు. ఆ సమాధానం విని పక్కనే ఉన్న సరస్వతి చిన్నబుచ్చుకొని ''స్వామి! వాక్కు నా రూపం కదా! వాగ్రూపంలో ఉండి నేను మీ వేద పారాయణకు సహకరిస్తూ, మీ అవసరాలన్నీ తీరుస్తూ ఉంటాను కదా! అటువంటి నన్ను తక్కువ చేసి మాట్లాడడం మీకు తగిన పనేనా? అని నిష్టూరమాడింది. అందుకు సమాధానంగా బ్రహ్మ సర్వస్వతితో వాక్కు మనస్సుల మధ్య ఉన్న అంతర్యాన్ని వివరించి చెప్పాడు.

మనస్సుకు వాక్కును నియంత్రించే శక్తి ఉంది కానీ, వాక్కుకు మనస్సును నియంత్రించే శక్తి లేదు. అంటే ఏదైనా మాట్లాడాలనుకున్న దాన్ని మాట్లాడకుండా మనసు ఆపగలుగుతుంది కానీ, మనస్సును ఆలోచించకుండా వాక్కు నియంత్రించ లేదు. కాబట్టి నియంత్రింప గలిగే సామర్థ్యం ఉన్న మనస్సే నియంత్రించబడే వాక్కు కన్నా గొప్పదని బ్రహ్మ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

చెప్పాడు. బ్రహ్మ సమాధానం సరస్వతీదేవికి సంతృప్తి కల్గించలేదు. అందుకని బ్రహ్మ ఆ విషయాన్ని మరింత వివరంగా చెప్పే ప్రయత్నం చేశాడు.

వాణీ! నేను మనస్సును సృష్టించాను. ఆ మనస్సు స్థిరము, చరము అనే రెండు రూపాలు పొందింది. అందులో స్థిర మనస్సు నేను, చర మనస్సు నువ్వు. మౌలికంగా మనిద్దరికీ భేదం లేదు. వేరు వేరు రూపాలు పొందిన తర్వాత అందులో తారతమ్యం ఉంది. స్థిరమనస్సు లోపలుండి బుద్ధిని అదుపులో ఉంచుతుంది. చరమనస్సు నాలుకద్వారా బయటకు వస్తుంది. ఆ స్థిరమనస్సుకు బ్రహ్మ అనీ, చరమనస్సుకు వాణి అని పేరు. మనస్సుగా స్థిరరూపాన్ని పొందిన నేను, వాక్కుగా చరరూపంలో ఉన్న నీకంటే ఉన్నతమైన వాణ్ణి. దానికి కారణం ప్రళయకాలంలో చరరూపమైన వాక్కు నాశనమవుతుంది. కానీ బ్రహ్మరూపమైన స్థిర మనస్సు నాశనమవ్వదు. ఆ కారణంగానే నేను వాక్కు కంటే మనస్సు గొప్పదని చెప్పాను అని బ్రహ్మ అనగానే సరస్వతి ఒకే శక్తి ధరించిన రెండు రూపాల్లోని అంతరార్థాన్ని గ్రహించింది.

బ్రహ్మ వివరించిన విషయాల్ని తన భార్యకు చెప్పిన బ్రాహ్మణుడు వాక్కు, మనస్సు ప్రవర్తించే రీతుల్ని ఎలా గుర్తించాలో, వాటిని గుర్తించడం ద్వారా మోక్ష మార్గంలోకి ఎలా ప్రయాణించవచ్చో వివరించాడు. అప్పుడు బ్రాహ్మణుడి భార్య ఈ వాక్కును గురించి మరికొంత వివరించి చెప్పమని అడిగింది. అందుకు సమాధానంగా బ్రాహ్మణుడు అందులోని భేదాల్ని వివరించాడు.

## వాక్కుల్లో భేదాలు

వాక్కు ఘోషిణి వాక్కు, అఘోషిణి వాక్కు అని రెండు రకాలు. పైకి వినబడే మాటల్ని ఘోషిణి అనీ, బయటకు విన్పించకుండా లోలోపల ఉన్న మాటల్ని అఘోషిణి అనీ అంటారు. అవసరమున్నా లేకున్నా, సమయం సందర్భం లేకుండా, తెలిసినా తెలియక పోయినా ఆవకాయ పచ్చడి దగ్గర నుండి అద్వైత సిద్ధాంతం వరకు, చీపురు కట్టనుండి చిన్మయ తత్త్వం వరకు మాట్లాడుతూనే ఉంటారు కొందరు. అటువంటి వాళ్ళు ఘోషిణి వాక్కు కలవాళ్ళు. అలాకాకుండా భగవత్ చింతన కలిగి మౌనంగా ఉండేవాళ్ళు అఘోషిణి వాక్కు కలవాళ్ళు. వారే మునులు, ఋషులు, సిద్ధులు. అంటే మనిషి అస్సలు మాట్లాడకూడదా? ఎప్పుడూ మౌనంగా ఉండాలా? అనే సదేహం కలగవచ్చు. కానీ ఇక్కడ మౌనం అనే మాటకు అర్థం తెలుసుకోవాలి. "మౌనం అంటే మాట్లాడక పోవడం కాదు. అనవసరంగా మాట్లాడక పోవడం" అన్న జిల్లెళ్ళమూడి అమ్మవారు చెప్పిన నిర్వచనం ప్రత్యక్షరసత్యం. ఘోషిణీవాక్కు కలవాళ్ళు ముక్తికి దూరమవుతారు. కానీ ఇటువంటి వాళ్ళు సాధన ద్వారా అఘోషిణీ మార్గంవైపు పయనించి మోక్షాన్ని పొందవచ్చు.

ఈ వాక్కు నాలుగు రకాలుగా ఉంటుంది. అవి 1. పరా 2. పశ్యంతి 3. మధ్యమా 4. వైఖరి, వీటిని నాలుగు రకాలు అనేకంటే వాక్కులో ఉండే నాలుగు స్థాయిలు అని చెప్పొచ్చు.

1. వైఖరి :- వాక్కులన్నింటిలో ఇది చాలా ప్రాథమిక స్థాయి. మనం నిత్య వ్యవహారంలో మాట్లాడే మాటలన్నీ ఇందులోకి వస్తాయి. దీని నివాస స్థానం రసన. అంటే నాలుక. దీని శబ్దాన్ని మనం భౌతికమైన ఇంద్రియం ద్వారా అంటే చెవుల ద్వారా వినవచ్చు. ఇది మనిషిలోని జాగ్రదవస్థకు ప్రతినిధి. ఇది క్రియాశక్తిని వ్యక్తం చేస్తుంది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page

2. మధ్యమా:- ఇది వైఖరి వాక్కు కంటే సూక్ష్మమైంది. దీని నివాసస్థానం కంఠం. మేధస్సులో జరిగే ఆలోచనలకు ఇది ప్రతినిధి. కేవలం చెవుల ద్వారా దీనిని గ్రహించలేం. ఈ మాటల్ని గ్రహించడానికి కళ్ళు కూడా అవసరమవుతాయి. ఇది మనిషిలోని స్వప్నావస్థకు ప్రతినిధి. ఇది జ్ఞానశక్తిని వ్యక్తం చేస్తుంది.

3. పశ్యంతి:- ఇది మాధ్యమావాక్కు కంటే సూక్ష్మమైంది. ఇది దృశ్యమయ కల్పనాస్థాయిలో ఉంటుంది. ఇక్కడ వాక్కు సాధారణంగా మన చెవులకు వినిపించే తన శబ్దత్వాన్ని (ధ్వనిని) కోల్పోతుంది. దీని నివాస స్థానం హృదయం. గోపికలు కృష్ణుడికి ఎన్నో, ఎన్నెన్నో చెప్పాలనుకొని అతని దగ్గరకు వెళ్ళారు. కానీ నోటితో ఏమీ చెప్పలేక పోయారు. గోపికల భావాన్ని వ్యక్తం చెయ్యలేక అక్కడ మాట విఫలమైంది. కొంత కళ్ళతోనే చెప్పే ప్రయత్నం చేశారు. అక్కడ కూడా కొంత వరకు సఫలురయ్యారు. భావాన్ని చెప్పడానికి తడబడ్డారు. ఆ తడబాటు ద్వారా వ్యక్తమైన భాష కృష్ణుడికి అర్థమైంది. కృష్ణుడు గోపికల హృదయంలోకి తన హృదయంతో చూసి వాళ్ళ భావాన్ని గ్రహించాడు. పశ్యంతి అంటే చూడడం. ఇక్కడ కృష్ణుడు తన హృదయంతో వాళ్ళ హృదయాల్ని చూడగలిగాడు కాబట్టి అర్థమైంది. ఇది మనిషిలోని సుషుప్తి అవస్థకు ప్రతినిధి. ఇది ఇచ్ఛా శక్తిని వ్యక్తం చేస్తుంది.

4.పరా:- ఇది అత్యంత సూక్ష్మమైన వాక్కు అన్ని వాక్కుల - అన్ని వాక్కుల కంటే ఉన్నతమైంది. ఇది భావాతీత స్థితి. ఇది నేరుగా పరమాత్మతతో అనుసంధానమై ఉంటుంది. దీని, నివాస స్థానం నాభి. ఇది మనిషిలోని తురీయావస్థ జాగ్రత్ (మెలుకువ), స్వప్న (కల), సుషుప్తి (గాఢ నిద్ర) అవస్థలకు అతీతమైన నాల్గవ అవస్థకు ప్రతినిధి. ఇది సాక్షాత్తు అంబికాశక్తిని వ్యక్తం చేస్తుంది. ఈ మూడు అవస్థలకు సాక్షీభూతంగా ఉంటుంది. అందుకే శ్రీలలితా అష్టోత్తర శత నామావళిలో "జాగ్రత్ స్వప్న సుషుప్తీనాం సాక్షిభూత్యై నమోనమః" అని అమ్మవారిని కీర్తిస్తాం. అంతేకాకుండా ఈ వాక్కు యొక్క విభిన్న రూపాలు కూడా జగన్మాత స్వరూపమే. అదే విషయం -

"పరా ప్రత్యక్చితీ రూపా పశ్యంతీ పర దేవతా
మధ్యమా వైఖరీ రూపా భక్త మానస హంసికా" (81)

అని లలితాసహస్రనామావళిలో వ్యక్తమైంది. అలానే వాగ్రూపిణి అయిన సరస్వతీ మాతను వేదాలు గోవుగా వర్ణించాయి. గోవు ఎలాగైతే తనలోని క్షీరాన్ని అందిస్తుందో సరస్వతీ మాత తన అంతస్సత్వాన్ని పండితులకు కవులకు ప్రసాదిస్తుందని వేద భావన.

"సంగీతమపి సాహిత్యం సరస్వత్యాః స్తనద్వయం
ఏకమాపాత మధురం అన్యదాలోచనామృతం"

అన్న భావనలోని అంతరార్థమిది. కవులనే శిశువులకు సరస్వతీ మాత అనే గోవు పాలను అందించి, ఆ పాల ద్వారా కవుల రచనల్లో రస స్వరూపాన్ని పొందిందని ఆనందవర్ధనుడి 'ధ్వన్యాలోకా'నికి 'లోచన'మనే వ్యాఖ్య రాస్తూ అభినవగుప్తుడు వర్ణించాడు. ఇదే భావాన్ని జగద్గురు ఆదిశంకరాచార్యస్వామి తన 'సౌందర్యలహరి'లో జగన్మాతను వర్ణిస్తూ 'తవ స్తన్యం మన్యే' 'అమ్మా! నీ పాలు తాగడం వల్లనే ద్రవిడ శిశువునైన నేను సంస్కృతంలో ఇంత గొప్ప కవిత్వాన్ని

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page

రాయగలుగుతున్నా'నని కీర్తించాడు. జగన్మాత అనుగ్రహాన్ని పొందిన కవుల మనో భావన వాగ్రూపంలో బయటకు రాగానే అర్థం దాని వెనకాల పరుగెత్తుకుంటూ వస్తుంది. ఇదే విషయాన్ని చెప్తూ "ఋషీణాం పునరాద్యానాం వాదం అర్థోఽనుధావతి" అంటారు భవభూతి మహాకవి తన 'ఉత్తరరామచరిత' నాటకంలో,

"అనుద్వేగ కరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్
స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తపముచ్యతే"- భగవద్గీత

ఎదుటి వ్యక్తికి సాంత్వన కలిగించే మాట, సత్యము, ప్రియము, హితంతో కూడిన సంభాషణ, వేదాధ్యయనం వీటన్నింటిని 'వాచిక తపస్సు'గా చెప్పాడు కృష్ణ పరమాత్మ తన 'భగవద్గీత'లో. ఇదే విషయాన్ని మరింత తేలికైన మాటల్లో చెప్తూ పడిపోయినవాణ్ణి లేవదీసి వాడి దుఃఖం తీరే విధంగా నాలుగు మంచి మాటలు చెప్తే అది భగవంతుణ్ణి సహస్రనామాలతో పూజించిన దానికంటే ఎక్కువ" అంటారు మహాత్ములు. పైన చెప్పుకున్న ఇవన్నీ అఘోషిణి వాక్కు స్వరూపాలే.

ఉపయుక్త గ్రంథ సూచి

కవిత్రయ విరచిత శ్రీ మదాంధ్ర మహా భారతము – సంపా. ఆచార్య జి. వి. సుబ్రహ్మణ్యం
మహాభారతంలో గీతలు – డా. ఎస్. ఎల్. వి. ఉమామహేశ్వర రావు